క్లుప్తంగా

శంకరశర్మకు ఘనంగా సత్కారం



శంకరశర్మను సత్కరిస్తున్న డీటీవో నారాయణరావు

అరసవల్లి:క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ తరఫున జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మను మంగళవారం ఘనంగా సత్కరించారు. పర్యాటక శాఖ కమిషనర్ కన్నబాబు ఆదేశాల మేరకు జిల్లా పర్యాటక శాఖాధికారి ఎస్.నారాయణరావు శంకరశర్మకు దుశ్శాలువతో సత్కరించి గౌరవించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



వెంకయ్యపేట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉమామహేశ్వరరావు

జి.సిగడాం: గ్రామాల్లో ఎన్నికల నియామవళిపై ప్రత్యేక నిఘా వేయాలని మండల రిటర్నింగ్ ఎన్నికల అధికారి ఉమామహేశ్వరరావు సూచించారు. జి.సిగడాం, వెంకయ్యపేట, జాడ, జగన్నాథవలస పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద అనుమతి లేకుండా పార్టీ జెండాలు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా పందిరి రాట



కోష్టలో పందిరిరాట వేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రణస్థలం: మండలంలోని పాతర్లపల్లి, కోష్ట రామాలయాల్లో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం పందిరి రాట వేశారు. పాతర్లపల్లి కోదండరామ ఆలయంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు.

నీలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నీలమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెంలోని నీలమ్మ ఆలయంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనుకు స్వాగతం పలికారు. అనంతరం మాజీ సర్పంచ్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కల్లేపల్లి తిరుపతిరావు, స్థానిక నాయకులతో సమావేశ మయ్యారు. గ్రామం యూనిట్‌గా పనిచేసి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని, మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరించాలన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్ పాల్గొన్నారు.

సేమియా, పంచదార పంపిణీ



పంపిణీకి సిద్ధం చేసిన సరుకుల ప్యాకెట్లు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని జీటీ రోడ్డులో ఉన్న జామియా మసిదులో జామియా మసీదు యువజన సభ్యులు రంజాన్ పండుగ సందర్భంగా గోధుమపిండి, కిస్మిస్, జీడిపప్పు, పాలు, ఉప్పు, సేమియా, పంచదారల తదితర ఎనిమిది వస్తువులతో కూడిన కిట్లను పేద ముస్లింలకు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జామియా మసీదు యువజన సభ్యులు పాల్గొన్నారు.

వెంకటస్వామికి స్వర్ణకంకణం ప్రదానం



స్వర్ణకంకణం అందుకుంటున్న వెంకటస్వామి

శ్రీకాకుళం: హైదరాబాద్‌కు చెందిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరిగిన క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాల్లో భాగంగా అరసవల్లికి చెందిన మంత్రి వెంకటస్వామి మూడో సారి స్వర్ణకంకణ పురస్కారాన్ని అందుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్య శాస్త్రి, పుచ్చా శ్రీనివాసరావు, లక్కా విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, ఇంద్రకంటి వెంకట గోపాలకృష్ణ శర్మలు ఆయన్ని సత్కరించి స్వర్ణకంకణం అందజేశారు.

ఊరూరా ఉగాది సంబరం

తెలుగువారి సంప్రదాయ పండుగ ఉగాదిని మంగళవారం ఊరూరా జరుపుకున్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం ప్రారంభం సందర్భంగా పట్టణం , గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకుంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి ప్రత్యక పూజలు చేశారు. ఆలయాలను ఉత్సవ కమిటీలు సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు, పురోహితులు పంచాంగ శ్రవణం చేశారు. రాశి ఫలాలను తెలుసుకోవడానికి చాలామంది ఆసక్తి చూపారు. రైతులు ఏరువాకను ప్రారంభించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు. ఉగాది సందర్భంగా పండితులను సత్కరించి గౌరవించారు. నాయకులు, అధికారులు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు.



శ్రీకాకుళం కల్చరల్:అష్ట ఫలాలతో విజయదుర్గ అలంకరణ



శ్రీకాకుళం కల్చరల్: విజయగణపతి ఆలయంలో పూజలు



శ్రీకాకుళం కల్చరల్:గుడివీధిలో పార్వతీదేవికి అభిషేకాలు



శ్రీకాకుళం కల్చరల్:మంగువారితోటలో సంపత్ వినాయకుని పూజలు



గార: శ్రీకూర్మనాథాలయంలో పంచాంగ పఠనం చేస్తున్న ప్రధానార్చకులు సీతారామనృసింహాచార్యులు



శ్రీకాకుళం కల్చరల్: ఉమా రుద్ర కోటేశ్వరాలయంలో పండితులకు సత్కారం



శ్రీకాకుళం కల్చరల్: ఉమారుద్ర కోటేశ్వరాలయంలో వెండి పానపట్టాన్ని స్వామివారికి అలంకరించేందుకు తీసుకువస్తున్న కమిటీ సభ్యులు



శ్రీకాకుళం రూరల్: బైరి సింగుపురంలోని హాటకేశ్వరస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం



ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరంలో పంచాంగ శ్రవణం చేస్తున్న వేద పండితుడు



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట రంగనాథస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



గార: లింగాలవలసలో భూమిపూజలో రైతులు

వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- 24న నామినేషన్ దాఖలు
- ఉగాది వేడుకల్లో మంత్రి ధర్మాన

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు మరింత బాగా పనిచేయాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. అలాగే డివిజన్ ఇన్‌చార్జిలు తమ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని పంచాంగ శ్రవణం చెబుతోందన్నారు. ఎన్నికల్లో తాను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని టౌన్‌హాల్ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఉగాది వేడుకలను నిర్వహించారు. క్రోధినామ సంవత్సర పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేశారు. ధర్మపురి గౌరీ శంకర శర్మ పంచాంగ పఠనం చేశారు. రాశి, నక్షత్ర ఫలాలు ఏవిధంగా ఈ ఏడాది ఉండనున్నాయో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. ఈ నెల 24వ తేదీన నామినేషన్ వేయనున్నట్టు ప్రకటించారు. నియోజకవర్గంలో కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. మానవాళి సజావుగా నడిచేందుకు, వారిని ఎప్పటికప్పుడు చైతన్యపరిచేందుకు పంచాంగం ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ చేపట్టిన కార్యక్రమాలపై డిజిటల్ ప్రచారం విస్తృత రీతిన సాగించాలన్నారు. శ్రీకాకుళం నగరంలో అన్ని డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని నాయకులను కోరారు. ఇప్పటికే అన్నివర్గాల వారితో సమావేశాలు ఏర్పాటు చేశామని.. వారంతా సానుకూలంగా ఉన్నారన్నారు. మిగిలిన విభాగాలను సైతం సన్నద్ధం చేసి మనం చేసే మంచిని వివరించాలన్నారు ఇంత మంచి నాయకులు, కార్యకర్తలు ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి ధర్మాన అన్నారు. టీడీపీ పెడుతున్న సభలు, సమావేశాలకు జనం కరువవుతున్నారన్నారు. జనాల్లేక సంబంధిత ప్రాంగణాలు వెలవెలబోతున్నాయన్నారు. టీడీపీపై ఎవ్వరికీ నమ్మకం లేదన్నారు. కార్యక్రమంలో కళింగ వైశ్యకార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి, నాయకులు శిమ్మ రాజశేఖర్, పొన్నాడ రుషి, చౌదరి సతీష్, ఎం.వి.స్వరూప్, మూకళ్ల తాతబాబు, చల్లా అలివేలు, పి.సుగుణారెడ్డి, వై.గాయత్రి, అంబటి శ్రీను, పీస శ్రీహరి, ఆలుగుబెల్లి నాగభూషణరావు, శ్రీకాకుళం నగరం, రూరల్, గార మండలాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కీచైన్లు, ఎన్నికల ప్రచార బ్రోచర్లను ఆవిష్కరించారు.



పంచాంగ శ్రవణం చేస్తున్న గౌరీశంకరశర్మ



ఎన్నికల ప్రచార బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన



ప్రసంగిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

15 నుంచి హాటకేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు

శ్రీకాకుళం రూరల్: బైరి సింగుపురంలోని హాటకేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలను ఈనెల 15వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త, స్థానిక సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు, దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కె.వెంకటరమణ మంగళవారం తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. 15న చైత్ర శుద్ధ సప్తమి సందర్భంగా రాత్రి 8 గంటలకు ధ్వజారోహణం, 19న కొండమ్మ పిలుపు, 20న ఉదయం 9 గంటలు నుంచి స్వామివారి కల్యాణ మహోత్సవాలు, 21న సాయంత్రం ఆరు గంటల నుంచి సదస్యోత్సవం, 22న రాత్రి నుంచి దీపోత్సవం, 23న నాకబలి, వసంతోత్సవము, 24న శక్తి ఉత్సవం (దూబలు పట్టుట) కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. ఆలయ ప్రధానార్చకులు పెంట చిట్టిబాబు శర్మ, రామక్రిష్ణ శర్మ, ఎంపీటీసీ సభ్యుడు నక్క శంకర్ ఉన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

టీడీపీ మోసాలను ప్రజలకు తెలియజేయాలి



ధర్మాన సమక్షంలో పార్టీలో చేరిన నూతన ఓటర్లు

శ్రీకాకుళం రూరల్: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు వైఎస్సార్‌సీపీ శ్రేణులకు సూచించారు. పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో సింగుపురం పంచాయితీ మామిడివలస గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు బగ్గు అప్పారావు ఆధ్వర్యంలో కొత్తగా ఓటు హక్కు వచ్చిన పలువురు యువకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. వీరికి మంత్రి ధర్మాన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మంత్రి సూచించారు.

వాటర్ ప్రాజెక్టు ప్రారంభం

శ్రీకాకుళం కల్చరల్: రిమ్స్ సత్యసాయి అన్నపూర్ణ సేవా సంఘం ఆధ్వర్యంలో పాతబస్టాండు వద్ద వాటర్ ప్రాజెక్టును ఉగాది సందర్భంగా మంగళవారం ప్రారంభించారు. సేవా సంఘం అధ్యక్షుడు గంగుల రమణబాబు మాట్లాడుతూ.. పద్మావతి అనే భక్తురాలు సత్యసాయి సేవా సంఘానికి ఉచితంగా ఇక్కడ వసతి భవనాన్ని ఇచ్చారని, అందులో సత్యసాయి ఆధ్యాత్మిక విద్యా, సేవా కేంద్రం ప్రారంభించామన్నారు. ప్రజలకు ప్రయోజనకరంగా చేసేందుకు మంచినీటి ప్రాజెక్టును సుమారు రూ.4 లక్షలతో ఏర్పాటు చేసి స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తున్నామని చెప్పారు. రానున్న రోజులలో ఇక్కడ ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ నాగేశ్వరరావు, బోయిన నరసింహమూర్తి, రిమ్స్ సెక్రటరీ కిల్లాన ఫాల్గుణరావు, షణ్ముఖరావు, పద్మావతి, టీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన శ్రీరామ్ యూత్ సభ్యులు



చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: శ్రీకాకుళం-రాజాం ప్రధాన రహదారిలోని దవళపేట కూడలి వద్ద శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పేడాడ శ్రీరామ్మూర్తి సహకరంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, ప్రయాణికులకు దాహం తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగంగా ఉంటుందన్నారు. పేడాడ స్వాతికుమార్, పేడాడ శ్యామలరావు, పేడాడ నారాయణరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం కల్చరల్: ఉగాది పర్వదినం సందర్భంగా దేశళ్లవీధి గాంధీ జంక్షన్ వద్ద చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు వందాన కిరణ్‌కుమార్ దీన్ని ప్రారంభించి తొలిరోజున మజ్జిగను పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, వీధి యువకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని కొత్తబ్రిడ్జికి సమీపంలోని క్రాంతి ప్రైడ్ అపార్ట్‌మెంట్ వద్ద రోటరీ క్లబ్ శ్రీకాకుళం, ఆర్ట్ ఆఫ్ లివింగ్, గీతా శ్రీకాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. త్రిష హోండా షోరూమ్ డైరెక్టర్ త్రిష, రోటరీ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షురాలు గీతాశ్రీకాంత్ దీన్ని ప్రారంభించారు.

సంక్షేమమే సీఎం జగన్ అజెండా

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పాతర్లపల్లి స్వగ్రామంలో తల్లి సరస్వతమ్మ ఆశీర్వాదం తీసుకుని గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఉగాది సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ పాలనలో ప్రభుత్వ పథకాలు వివరించారు. ఒక్కొక్కరికి పేరుపేరునా పలకరించి మరలా సంక్షేమం, అభివృద్ధి పూర్తిస్థాయిలో రావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. మటన్ వ్యాపారస్తులతో మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, నాయకులు పిన్నింటి శ్రీచరణ్, మహంతయ్య, లోలుగు కృష్ణ, గొర్లె సీతారాం, గొర్లె వెంకటేష్, సురేష్, నేతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఘనంగా ఎంసీపీ అవార్డుల ప్రదానం

శ్రీకాకుళం కల్చరల్: అరసవల్లి ఆదిత్యానగర్ కాలనీలోని ఎంసీపీ ఆధ్వర్యంలో ఉదయభాస్కర్ ఉగాది పురస్కారాలు ప్రదాన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఎం.భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సేవారత్నగా వ్యవసాయ శాస్త్రవేత్త ఆరికతోట కనకరాజు, జ్యోతిష్యరత్నగా అడపా అన్నమరాజు స్వామి, కళారత్నగా కె.ఎ.రాములు, ఉత్తమ నటుడుగా పూజారి లక్ష్మణరావు, ఉత్తమ సేవా రత్నాలుగా మనబడి వెల్ఫేర్ అసోసియేషన్, వల్లెయవలస సభ్యులకు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం పాటల పోటీల బ్రోచర్‌ను ముఖ్య అతిథి నిక్కు హరిసత్యన్నారాయణ ఆవిష్కరించారు. ఎంసీపీ ప్రతినిధులు పాత్రుని రామకృష్ణ, దమ్ము రామారావు, డాకోజి వెంకటరావు, పల్లె తేజలక్ష్మి, మణిపాత్రుని నాగేశ్వరరావు పాల్గొన్నారు.



వల్లేయవలస వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు అవార్డు అందిస్తున్న దృశ్యం

సంక్షేమానికి పట్టం కట్టండి



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రచారంలో రామ్‌మనోహర్‌నాయుడు



గార: కె.మత్స్యలేశంలో ప్రచారం చేస్తున్న రామ్ మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అభివృద్ధి, సంక్షేమ ప్రదాతలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి ధర్మాన ప్రసాదరావులను రానున్న ఎన్నికల్లో గెలిపించేందుకు అందరూ సహకరించాలని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు కోరారు. శ్రీకాకుళం నగరంలోని విశాఖ-బీ కాలనీలో మంగళవారం సాయంత్రం ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరించి ఓటును అభ్యర్థించారు. నాయుకులు చల్ల శ్రీను, బిర్లంగి రామ్మోహన్‌రావు, నల్లి ఆశాలత, అల్లు లక్ష్మీనారాయణ, గొప్పు సంతోష్, గుడ్ల దామోదర రావు ఉన్నారు.

చంద్రబాబును నమ్మకండి

గార: మత్స్యకారులు వారి సమస్యలు చెప్పేందుకు చంద్రబాబు వద్దకు వెళితే తొక్కతీస్తాం, తోలు తీస్తామన్న వ్యక్తిని నమ్మవద్దని, మేలు జరిగింది కాబట్టే మరోసారి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. కె.మత్స్యలేశం (పోర్టు కళింగపట్నం) పంచాయతీలో ఇంటింట ప్రచారం నిర్వహించి శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావును గెలిపించాలని కోరారు. ఎంపీపీ గొండు రఘురామ్, బి.లలిత ఎర్రన్న, అందవరపు బాలకృష్ణమూర్తి, ముంజేటి కృష్ణమూర్తి, యువజన విభాగం నాయకుడు ఆరంగి సూర్య, బత్తుల గోవిందరావు ఉన్నారు.